# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శుక్రవారం 27 డిసెంబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969




## సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల భేటీ

ప్రజా గొంతుక డెస్క్ సినీ పెద్దలందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సంగతి తెలిసిందే. నాగార్జున దిల్ రాజు ఎస్.రాధాకృష్ణ, త్రివిక్రమ్, కొరటాల శివ , బోయపాటి శ్రీను,అనిల్ రావిపూడి, వెంకటేష్, బాబీ కొల్లి, వంశీ పైడిపల్లి , పీపుల్ మీడియా అధినేత టి.జి.విశ్వప్రసాద్ వంటి వారు రేవంత్ రెడ్డి మీటింగ్లో పాల్గొన్నారు.ఉండకూడదు.సినిమా టైటిల్స్ కూడా డ్రగ్స్, గంజాయి వంటి పాదాలకి చోటివ్వకూడదు. టికెట్ రేట్లు పెంపు, బెనిఫిట్ షోలు వంటివి ప్రస్తుతానికి అనుమతించబడవు" అంటూ రేవంత్ రెడ్డి తెలిపారట. మరోపక్క .. "హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ సినిమా హబ్‌గా మార్చడానికి ప్రయత్నిస్తాం. సామాజిక కార్యక్రమాల్లో ఇండస్ట్రీ పార్టిసిపేషన్ ఉండాలి. డ్రగ్స్, గంజాయి పై పోరాటంలో సినిమా హీరోలు పాల్గొంటారు. కొన్ని ఘటనల వల్ల ప్రభుత్వానికి, టాలీవుడ్‌కు గ్యాప్ ఉన్నట్లు ప్రచారం జరిగింది.అందులో వాస్తవం లేదు. ఇండస్ట్రీకి ఏమేం కావాలనేది మేము సీఎంని కోరాము. ఐటీ, ఫార్మా తో సమానంగా సినిమా పరిశ్రమని భావిస్తున్నాం. పరిశ్రమ కూడా ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలి" అంటూ రేవంత్ రెడ్డి తెలిపినట్టు ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు తెలిపారు. మొత్తంగా తెలంగాణ ప్రభుత్వం మాధక ద్రవ్యాల నిర్మూలన కొరకు ఎంతలా తపిస్తుందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. కాబట్టి ఇక నుండి సెన్సార్ వారు కూడా ఈ విషయాలపై మరింత శ్రద్ధగా వ్యవహరించే అవకాశం ఉంది.

## సీఎం సహా అనేక పదవులు ఆఫర్



ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ సినీనటుడు, కరోనావైరస్ కాలంలో పేద ప్రజలకు అనేక విధాలుగా సాయం చేసి రియల్ హీరో అనిపించుకున్న సోనూ సూద్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోనూ సూద్ అనేక మందిని ఆదుకుని రియల్ హీరో కావడంతో ఆయన రాజకీయాల్లోకి వస్తారని ప్రచారం జరిగింది.పలు రాజకీయ పార్టీలు కూడా ఆయనను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి.అయితే, సోనూ సూద్ మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా తన మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు సోనూ సూద్. కోవిడ్ సమయంలో సాయం చేసినందుకు గానూ తనకు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యుడు అయ్యే అవకాశాలు వచ్చాయని సోనూ సూద్ వెల్లడించారు.నాకు సీఎం ఆఫర్ వచ్చింది.. నేను నిరాకరించడంతో డిప్యూటీ సీఎం పదవి కట్టబెడతామన్నారు. మరోవైపు, జాతీయ నాయకులు నాయకు రాజ్యసభ సీటు కూడా ఆఫర్ చేశారు. అయితే, ఈ ఆఫర్లను నేను తిరస్కరించాను. స్వేచ్ఛను కోల్పోవడం నాకు ఇష్టం లేదు. అందుకే రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నా అని సోనూ సూద్ పేర్కొన్నారు.ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారని సోనూ సూద్ వ్యాఖ్యానించారు. ఒకటి డబ్బు సంపాదించడం కోసం లేదా అధికారం కోసం.. వాటిలో తనకు దేనిపైనా ఆసక్తి లేదని చెప్పారు. ప్రజలకు సాయం చేయడం కోసం రాజకీయాల్లోకి రావాలనుకుంటే.. అది తాను ఇప్పటికే చేస్తున్నట్లు సోనూ సూద్ తెలిపారు. అయితే, తనకు ఏ పార్టీ ఈ పదవులను ఆఫర్ చేసిందనేది మాత్రం చెప్పలేదు

## కాంగ్రెస్ పార్టీ బీజేపీతో చేతులు కలిపింది..





ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ పార్టీ బీజేపీతో చేతులు కలిపిందని ఆ పార్టీ వైఖరి చూస్తోంటే అర్థమవుతోందని ఆప్ నాయకురాలు, ఢిల్లీ సీఎం అతిషి అన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపికి మద్ధతు ఇవ్వడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీపై ఆరోపణలు చేస్తోందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ తనతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై పోలీసు కేసులు పెడుతోందని అతిషి ఆరోపించారు.నిన్న బుధవారం ఢిల్లీ కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ మీడియాతో మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీపై, ఢిల్లీ సర్కారుపై అనేక ఆరోపణలు గుప్పించారు. ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు బీజేపిని లక్ష్యంగా చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ 12 అంశాలతో ఒక వైట్ పేపర్ రిలీజ్ చేసింది. ఢిల్లీలో అభివృద్ధి కరువైందని మాకెన్ ఆరోపించారు. ఢిల్లీలో ఏ అభివృద్ధి చేయాలన్నా గవర్నర్ అడ్డుపడుతున్నారనే కుంటిసాకును చెప్పడం ఢిల్లీ సర్కారుకు పరిపాటిగా మారిందన్నారు. ఒకవేళ నిజంగానే ఢిల్లీలో అభివృద్ధి చేయడానికి గవర్నర్‌తో సమస్యలు ఉంటే పంజాబ్‌లో మీకు పూర్తి స్వేచ్ఛ ఉన్నప్పటికీ అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రశ్నించింది.



## పాలన శభాష్ అంటూ ప్రశంసలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకుంది ఇలా అధికారం చేపట్టిన ఏడాది తరువాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల రాహుల్ గాంధీ లేఖ రాశారుఇలా కాంగ్రెస్ మంత్రులకు ఈయన వారి శాఖ పరిపాలన గురించి ప్రశంసల కురిపిస్తూ లేఖ రాశారు ఈ క్రమంలోనే బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బుధవారం రాసిన లేఖలో హామీలను నేరవేర్చే దిశగా ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు.రవాణా, బీసీ సంక్షేమ శాఖల్లో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిందని కితాబిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి తన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు కాంగ్రెస్ విజన్ ఏంటనేది ముందుకు తీసుకెళుతున్నందుకు ఈయన అభినందనలు తెలిపారు. పేదల పట్ల తమ పార్టీకి ఉన్నటువంటి చిత్తశుద్ధిని తెలియజేస్తూ మీరు పార్టీ కోసం మరింత కృషి చేస్తారని ఆశిస్తున్నాను అంటూ ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పరిపాలన విధానం గురించి రాహుల్ గాంధీ ప్రశంసిస్తూ లేఖ రాశారు.

## అమరావతికి తరలివస్తున్న వందల విదేశీ కంపెనీలు



ప్రజా గొంతుక డెస్క్ నావ్యాంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి రూపురేఖలు అనతికాలంలోనూ సమూలంగా మారిపోనున్నాయి. ఈ సంక్రాంతి తర్వాత అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి.మేరకు ఆయా పనులకు ఇప్పటికే అటు రాష్ట్ర కేబినెట్ తో పాటు సీఆర్డీఏలు ఆమోద ముద్ర వేశాయి. పనులు చేపట్టేందుకు కాంట్రాక్టు సంస్థలను ఎంపిక చేయాల్సిన కసరత్తులు జరుగుతున్నాయి.ఇందులో భాగంగా టెండర్ల ప్రక్రియకు రంగం సిద్ధం కాగా%ౌ% ఈ పనులను చేపట్టేందుకు ఎంపిక అయ్యే కంపెనీలు, ప్రభుత్వం మధ్య వారధిలా వ్యవహరిస్తూ సకాలంలో పనులు పూర్తి అయ్యేలా చూసేందుకు ఓ కన్సల్టెన్సీని కూడా సీఆర్డీఏ ఎంపిక చేయనుంది. అంతేకాకుండా రాజధానికి ప్రైవేట్ పెట్టుబడులను ఇబ్బడిముబ్బడిగా రాబట్టే దిశగా పనిచేసే మరో కన్సల్టెన్సీని కూడా ఖరారు చేసే పనిని సీఆర్డీఏ మొదలుపెట్టింది. ఈ కన్సల్టెన్సీ సంస్థ%ౌ% ఇటు రాజధాని అమరావతికి ప్రైవేట్ పెట్టుబడులను రాబట్టడంతో పాటుగా%ౌ%ప్రపంచ బ్యాంకు, ఏసియన్ డెవలప్ మెంట్ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థలతో సమన్వయం చేసుకుని ముందుకు సాగేలా వ్యవహరించనున్నట్లు సమాచారం.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 100 వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి బీహైదరాబాద్: డిసెంబర్:26



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 100 వ జయంతి ఉత్సవాలలో భాగంగా 25.12.2024 రోజున బిజెపి రాష్ట్ర కార్యాలయం, నాంపల్లి లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ , రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్,మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, మరియు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బంగారు శృతి, మరియు బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ,మరియు ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ ,రాష్ట్ర ఎస్టీ మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు ప్రేరణనిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు హాజరయ్యారు. ఆయన సిపిఐ ఉద్యమ చరిత్రను మరియు ప్రజల సంక్షేమం కోసం పార్టీ చేసిన కృషిని ప్రస్తావించారు.జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి గిలకరాజు, సిపిఐ సీనియర్ నాయకులు బాలయ్య, నరేష్ నాయక్, కార్మికులు మరియు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.సిపిఐ నాయకులు ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘ పోరాట చరిత్రను స్మరించి, సమాజంలో,న్యాయసమానత్వం కోసం పార్టీ చేసిన కృషిని గుర్తు చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణకు, సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రేవంత్ తో సమావేశానికి చిరంజీవి గైర్హాజరు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రేవంత్ తో టాలీవుడ్ భేటీ ఆసక్తిని పెంచుతోంది. తాజా పరిణామాల నేపథ్యంలో సంక్రాంతి సినిమా ల భవిష్యత్ రేవంత్ నిర్ణయం పై ఆధారపడి ఉంది. సంధ్యా థియేటర్ ఘటనతో పాటుగా సినీ పరిశ్రమ సమస్యల పైన ఈ భేటీలో చర్చించనున్నారు. ఇప్పటికే సినీ ప్రముఖులు సమావేశం జరిగే కమాండ్ కంట్రోల్ సెంటర్ కు చేరుకున్నారు. అయితే, అనూహ్యంగా ఈ భేటీకి మెగాస్టార్ చిరంజీవి దూరంగా ఉన్నారు. దీంతో, కొత్త చర్చ తెర మీదకు వచ్చింది.సీఎం రేవంత్ తో సమావేశానికి సర్వం సిద్దమైంది. సినీ ప్రముఖులు బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్, హరీష్ శంకర్, దిల్ రాజు, మురళీ మోహన్, శ్యాం ప్రసాద్ రెడ్డి, శివ బాలాజీ, బోయపాటి శ్రీను, రాఘవేంద్రరావు, అల్లు అరవింద్, కిరణ్ అబ్బవరం, ఎలమంచిలి రవి, నాగార్జున ఇప్పటికే సమావేశం కోసం వచ్చారు. కాగా, ఈ సమావేశం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన చిరంజీవి మాత్రం రాలేదు.మెగా హీరోల్లో వరుణ్ తేజ్ హాజరయ్యారు.అల్లు అరవింద్ .. దిల్ రాజు ఈ టీం ను లీడ్ చేస్తున్నారు. అయితే, చిరంజీవి గైర్హాజరు వెనుక పలు కారణాల పైన చర్చ జరుగుతోంది.సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల భేటీని ఏర్పాటు చేయించిన మెగాస్టార్ చిరంజీవి ఈ సమావే శానికి హాజరు కావడం లేదు. అయితే, ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో ఆయన మాట్లాడారని తెలు స్తోంది. రేవంత్ తో భేటీ అయ్యే టీం ను డిసైడ్ చేయటంలో చిరంజీవి కీలక పాత్ర పోషించారు. చిరు సూచన మేరకు సినిమా ఇండస్ట్రీలోని అన్ని విభాగాల ప్రముఖులు హాజరవుతున్నారు. ఇక, హీరో నాగార్జున ఈ భేటీలో ప్రత్యేకంగా పాల్గొంటున్నారు. అయితే, అల్లు అర్జున్ వివాదంలో మెగా హీరోల ప్రతీ అడుగు చర్చగానే నిలిచింది.



# విద్యాశాఖలో సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి గారు ఏకశిలా పార్కు వద్ద గత 21 రోజుల నుండి నిరావధిక సమ్మె చేస్తున్న శిబిరం వద్దకు పోయి వరంగల్ సిఐటియు జిల్లా కమిటీ నుండి మద్దతు తెలుపుతూ గత 18 సంవత్సరాల నుండి విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను చాలీచాలని అతి తక్కువ వేతనాలతో ?7,000 నుండి పని చేస్తున్నారు తెలంగాణ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.సమగ్ర శిక్షణ ఉద్యోగులందరికీ విద్యా శాఖలో విలనం చేసి రెగ్యులర్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించి భద్రత కూడిన పే స్కేల్ ఇవ్వాలని మరియు ప్రతి ఉద్యోగికి ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు కల్పించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలు పనిచేస్తున్న ఉద్యోగులను వారి శ్రమను గుర్తించి రెగ్యులరైజ్ తక్షణమే సమ్మెను విరమింపజేసి మీరు హామీ ఇచ్చిన డిమాండ్లను పరిష్కరించాలని రామస్వామి కోరారు లేదా వారి పోరాటానికి వరంగల్ జిల్లా సీఐటీయూ జిల్లా కమిటీ తరఫున ముందుండి పోరాటం చేస్తామని అన్నారు.

# కేసముద్రం మండల కేంద్రంలో ఘనంగా లివేం నరేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక /కేసముద్రం/ డిసెంబర్/ 26



నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు గౌరవనీయులు శ్రీ వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోలి ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ భూక్య మురళి నాయక్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, బండారు దయాకర్, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,పిసిసి సభ్యులు దస్రు నాయక్,డైరెక్టర్స్ ఎండీ ఆయూబ్ ఖాన్,యాదగిరి,వీరన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బలు నాయక్,ఓలం రాజు,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, పొలపాక నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,ముల భులోక్ రెడ్డి,మహేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఈనెల 28న హైదరాబాద్ లో జరిగే విప్లవకారుల విలీన సభను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ ఈనెల 28నజరిగే న్యూడెమోక్రసీ విప్లవ పార్టీల వెల్లిన సభను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెం ఆర్డిఓ ఆఫీస్ దగ్గర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో విప్లవకార్లు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారని కూడు గూడు నీడ కోసం ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను విచారని వారన్నారు.గోదావరి లోయ, శ్రీకాకుళం ఉద్యమంలో 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర ఉందని తెల్ల బట్టలొల్ల చూసి భయపడ్డా ఆదివాసి గిరిజనులను దగ్గరకు తీసుకొని రాజకీయ చైతన్యం చేసి కూడు గూడు ఈ దేశ విముక్తి కోసం పోరాటాలు నిర్వహించారని వారన్నారు.ఈ పోడు భూమి ఉద్యమంలో 10,000 మంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను ఇచ్చారని ఆయన అన్నారు.పేద ప్రజల తరఫున నిలబడి విద్య వైద్యం విద్యుత్తు రోడ్డు సౌకర్యాల కోసం కొట్లాడారని వారన్నారు. నాడు పేదలకు పంచిన భూమిని నేడు కార్పొరేట్ శక్తులు ఆదివాసి ప్రజల కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపాదను దోచుకోవడం కోసం నూతన ఆర్థిక సంరక్షణ నియమాలను తీసుకువచ్చి సైనిక బలగాలతో దాడులు హింసిస్తూ ఎన్కౌంటర్లు చేస్తున్నారని వారన్నారు.నేడు మతోన్మాదం ఫాసిజం పేరుతో ప్రశ్నించే గొంతుకులని అర్బన్ నక్సలైట్స్ పేరుతో ఊపా పిడి యాక్ట్ లాంటి కేసులు పెట్టి నిర్బంధిస్తున్నారని, వస్తున్న పరిస్థిలో విప్లవ పార్టీల ఐక్యత అవసరమని భావించి ఈనెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభను నిర్వహిస్తున్నాయి.






# చనిపోయిన మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తోమాలపల్లి బి ఆర్ ఎస్ నాయకులు

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలో తోమాల పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ లక్ష్మన్న కుమారుడు జి. ప్రవీణ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చనిపోవడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తోమాలపల్లి టిఆర్ఎస్ నాయకులు ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణ మధు, మాజీ ఎంపీటీసీ లావణ్య మొగులన్న, వీరస్వామి రాములు యాదవ్, భరత్ రెడ్డి, బీచుపల్లి, నీలం గోవర్ధన్, రాజు, రాముడు, ఆనంద రాముడు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు కిట్ల పంపిణీ



ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు పట్టణ కేంద్రంలో కె ఎల్ ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కే కృష్ణకుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాకారుల కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎద్దుల కర్ణ శ్రీ, సాయినాథ్ గారు మరియు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట రాములు యాదవ్ గారు మరియు సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండ రామిరెడ్డి గారు పాల్గొని క్రీడాకారులకు కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడడం జరిగింది.



# వివాహానికి పుస్తె మట్టలు అందజేసిన నవీన్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 26:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రం కు చెందిన పెద్ద కోళ్ల శివలక్ష్మి అశోక్ దంపతుల కుమారుడు పెద్దకోళ్ల నవీన్ వివాహం సందర్భంగా పుస్తె మట్టెలు అందజేసి ఆశీర్వదించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.ఈ సందర్భంగా నవీన్ గుప్తకు ధన్యవాదాలు తెలియజేసిన పెద్ద కోళ్ల కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,బిజిలిపురం సత్తయ్య,వంజరి గౌరీ శంకర్,కములయ్య గారి వెంకటేష్,మైనార్టీ నాయకులు దావుద్,కమలయ్యగారి రాములు, మెతుకు మల్లేష్,బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, వెంకటేష్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్,సర్గారి నారాయణ, మహమ్మద్ సోను, శేషని మల్లేష్, సంగని భరత్,ఆంజనేయులు, ఎస్సీ నాయకులు పెద్ద కోళ్ల బిక్షపతి,విక్రమ్,ఎర్రోళ్ల పోచం,మైపాల్ దుర్గమ్మ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేళ్ల సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

"విప్లవ పోరాటాలు, ప్రజా పోరాటాలు నిర్వహించి ఎర్రజెండాను కాపాడుకుందాం"సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో






సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, రంగారెడ్డి జిల్లా కేంద్రమైన శంషాబాద్, షాబాద్, మహేశ్వరం మండలాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని, వివిధ ప్రాంతాల్లో సిపిఐ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం, ఆయన కమ్యూనిస్టు పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.జంగయ్య ప్రసంగంలో,ముఖ్యాంశాలు."ఎర్రజెండా 100 ఏళ్లుగా అప్రతిహతంగా కొనసాగిస్తూ దోపిడి రాజ్యాన్ని కూల్చే శక్తి కేవలం ఎర్రజెండాకు మాత్రమే ఉందని," అన్నారు జంగయ్య.కార్పొరేట్ పెట్టుబడిదారీ శక్తులు తమ కోటలను కూల్చే శక్తి కూడా ఎర్రజెండాకు మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు.కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ పట్టణంలో ఆవిర్భవించిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన విప్లవ పోరాటాలు ఎన్నో ఒడిదుడుకులను, నిర్బంధాలను ఎదుర్కొన్నప్పటికీ, ఎర్రజెండా చెరిగిపోకుండా తన ముద్రను వేశిందని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ పాత్రను ప్రశంసిస్తూ, పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిందని జంగయ్య అన్నారు.ఎర్రజెండాను ప్రజలు కాపాడుకోవాలని, దాన్ని కోల్పోకుండా సంరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో పాల్గొన్న వారు:సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు,జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి,మహేశ్వరం మండల కార్యదర్శి యాదయ్య,జిల్లా దత్తు నాయక్,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి నందిగామ,షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య,జిలకరాజు రఘురాం, మధు నారాయణ, శాఖ కార్యదర్శులు శ్రీశైలం, నర్సింలు, రాములు, రుక్కయ్య, బొరుగుల నర్సయ్య, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు.ఈ వేడుకలు సిపిఐ ఉద్యమం యొక్క సమాజం, ప్రజల హక్కుల సాధన మరియు భారతదేశంలో ఉన్నతమైన కమ్యూనిస్టు ఉద్యమాలను ప్రేరణగా నిలిపాయి.

# శక్తివంతమైన నాయకులు వారి త్యాగాలు కమ్యూనిస్ట్ పార్టీని చరిత్ర శిఖరాన నిలిపాయి.

సీపీఐ మండలం కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం




ప్రజల కొరకు సర్వం ఒడ్డి పోరాడిన వేలాది మంది త్యాగాధనలకు కాణాచి కమ్యూనిస్టు పార్టీ. భారత కమ్యూనిస్ట్ పార్టీకి భవిష్యత్ లో పురోగమనమే తప్ప తిరోగమనం లేదు అని సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో లోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో సీపీఐ శత వసంతాల సందర్భంగా మండలం సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ నూతన పార్టీ దిమ్మెను ఏర్పాటు చేశారు. పార్టీ నూతన దిమ్మెను భాను ప్రసాద్ ఆవిష్కరించి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాల అయినది అని ఈ శత వసంతాల లో శక్తివంతమైన నాయకులు వారి త్యాగాలు కమ్యూనిస్ట్ పార్టీ ని చరిత్ర శిఖరాన నిలిపాయి అని తెలిపారు. పేద ప్రజలకు దన్నుగా నిలిచిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని బూర్జువా పార్టీలు పదవుల కోసం, పంపకాల కోసం, అధికారం కోసం మాత్రమే పని చేస్తారని అన్నారు. ఎర్ర జెండా పేదలకు ధైర్యాన్ని ఇచ్చిందని, బాధితులకు బాసటగా నిలిచిందని అనేక చారిత్రక విజయాలను సాధించిందని ఆయన తెలిపారు. ఆర్థిక అంతరాలు నిత్యం పెరుగుతుండడం తో ప్రజాలకు రక్షణ కరువైన ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీల అవసరం పెరుగుతుందన్నారు. సామాన్యుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులను బలపర్చాలని అన్నారు. అనంతరం కర్నాటి క్రిష్ణయ్య భవనం వద్ద కాశబోయన ఆయెధ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఎం మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు,మండల కౌన్సిల్ సభ్యులు, కర్నాటి నళిని రాణి,మేకల పుల్లయ్య, రాయల మాధరావు, పొలంపల్లి నారాయణ,పలాపాటి అశోక్, మండలం నాయకులు చెన్నబోయిన మల్లయ్య, చావా గణపతి, నంబూరి నారాయణ, ముత్యాల వేంకటేశ్వర్లు , భద్రజీ వేంకటేశ్వరరావు,మాలోతు ఆయెధ్య, వల్లల కృష్ణ, భూక్యా రాములు, గుడిమెట్ల శ్రీనివాసరావు, బడుగు మాధవరావు,గుగులోతు స్వామి నాయక్,దొండా వెంకన్న, మూడు శ్రీనివాసరావు, ఎచ్చెర్ల గౌరిశంకరావు, మహేశ్వర అప్పారావు, దాసరి స్వామినాధం,మహిళా నాయకులు మారిశెట్టి విజయదుర్గ, బడుగు రాజేశ్వరి,సిఐటియు జిల్లా నాయకుడు గండారపు రామారావు, సిపిఎం నాయకుడు కొల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారత దళితుల హక్కుల.జాతీయ మహాసభల కొరకు విరాళాల సేకరణ

.ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం అఖిల భారత దళితుల హక్కుల ఉద్యమం పురస్కరించుకొని రెండవ విరాళం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రారంభించినారు అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత కుల నిర్మూలన కొరకు, ఎస్సీ సప్లై దేశవ్యాప్తంగా అమలు చేయాలని దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధుల దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ, దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించుటకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి జనవరి 5 6 7 తేదీలలో హైదరాబాదులో జరుగు జాతీయ రెండవ మహాసభలకు దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు ఈ మహాసభల విజయవంతం కొరకు ఆర్థిక ఆర్థిక సహాయ సహకారాలు కోరడమైనదని హైదరాబాదులో జనవరి 5 6 7 తేదీలలో జరుగు జాతీయ 2వ మహాసభ విరాళాలు కార్మికులు వ్యాపారులు సహకరించాలని డి హెచ్ పి ఎస్ నాయకులు ఈ సందర్భంగా కోరినారుఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న.జిల్లా ఉపాధ్యక్షులు.మారపల్లి రవి పిఎన్ఎం రాష్ట్ర సమితి.సభ్యులు మామిడి గోపి.ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితిసభ్యులు.మొగిలి లక్ష్మణ్ లుపాల్గొన్నారు

# గతంలో వేసిన టెండర్లు ఎందుకు నిలిపి వేశారు చెప్పాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు మండల అధికారులతో ప్రజాప్రతినిధులతో సమగ్రంగా చర్చించి నెక్కొండ మండల అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేశామన్నారు సంవత్సర కాలంగా నెక్కొండ మండల అభివృద్ధి ఆగిపోయిం దనీ నెక్కొండ మండల కేంద్రన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నారా లేదా అనేది ప్రజలకు స్పష్టతా ఇవ్వాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నెక్కొండ గ్రామపంచాయతీ గా ఎన్నికలకు పోతుందా మున్సిపాలిటీగా ఎన్నికలకు పోతుందా చెప్పాలని పక్కన ఉన్న కేసముద్రం మున్సిపాలిటీ గా మారిందని నెక్కొండ ఎందుకు కాలేదు వీలీన గ్రామాల ప్రజల అభిప్రాయాలను గౌరవించి ఉపాధి హామీతో కూడిన మున్సిపాలిటీగా నెక్కొండను ఏర్పాటు చేయాలని నెక్కొండకు మాజీ శాసనసభ్యులుగాప్రభుత్వ సలహాదారుగా ఉన్నా వేం నరేందర్ రెడ్డి పైన కూడా నెక్కొండ మండల అభివృద్ధి బాధ్యత ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిందని నెక్కొండ మండల అభివృద్ధికి కొత్తగ ఎమైన నిధులు తీసుకువచ్చారా మార్పులో భాగంగా గెలిచిన నాయకుల అసమర్థత వలన అభివృద్ధిని కోరుకున్న నెక్కొండ మండల ప్రజలకు నిరాశ మిగిలిందని నెక్కొండ మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ బ్రేకర్ గా మారిందని నెక్కొండ మండల అభివృద్ధి పైన జరుగుతున్న పనుల పైన ఒక్క రోజైనా డిపార్ట్మెంట్ల వారిగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారా నాకంటే ముందు అనేకమంది శాసనసభ్యులు గెలిచారు వారి కంటే ఎక్కువ నిధులు తీసుకురావాలనే సంకల్పంతో అనేక అభివృద్ధి నిధులను తీసుకురావడం జరిగిందని అన్ని తండాలకు బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేస్తే రోడ్డు నిర్మాణ పనులు ఎందుకు ఆపివేశారు టెండర్లను ఎందుకు రద్దు చేశారని పీ యం జీఏస్ వై నిధులతో వట్టె వాగు పైన బ్రిడ్జిల నిర్మాణానికి 40 కోట్ల నిధులతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి 14 నెలలు గడిచినా పనులు ఎందుకు ప్రారంభం కాలేదో చెప్పాలనినాగారం ఇంటికన్నె బ్రిడ్జి మంజూరు చేస్తే పనులు ఎందుకు ఆపివేశారు మండలంలో నేను శాసనసభ్యునిగా తెచ్చిన నిధులు ప్రతి గ్రామంలో ప్రతి తండాలో నిలువ ఉన్నాయి లాబాలకోసం కమిషన్లకోసం ఎస్ ఎస్ ఆర్ రేట్లు పెంచుకొని కొత్తగా టెండర్లను పిలుసుకోవడం కోసమే పనులను ఆపుతున్నారని నియోజకవర్గంలో నెక్కొండ మండలంలో ఒక్కా పోలీస్ డిపార్ట్మెంట్ మాత్రమే పనిచేస్తున్నది తెలిపారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిఏ సి ఎస్ మాజీ చైర్మన్, ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు

# యువత కలలు కనాలి- సాకారం చేసుకోవాలి

ఏపీజే అబ్దుల్ కలాంని స్ఫూర్తిని కొనసాగించాలి. హుజూర్ నగర్ బీసీ వెల్ఫేర్ క్యాంపస్ విద్యార్థులతో కెఎల్ఆర్ .

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 26 చిక్కిరి శ్రీకాంత్




యువత ఏదైనా సాధించాలంటే కలలు కనాలి, వాటిని సాకారం చేసుకునే దిశగా కష్టపడుతూ... అడుగులు వేయాలని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం అనంతగిరి మహాత్మా జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో జరిగిన లీడ్ ఇండియా ప్రోగ్రాంలో పాల్గొన్నారు. బట్టీ మెథడ్ లో కాకుండా అవగాహన, అధ్యాయనం చేస్తూ ఒత్తిడి లేని చదువులు కొనసాగించాలని కేఎల్ఆర్ సూచించారు. అధ్యాపక బృందం సైతం మార్కుల కోసం కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి అభ్యున్నతికి పాటుపడాలని కిచ్చెన్నగారు కోరారు.రాష్ట్రవ్యాప్తంగా కె ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా నైపుణ్య తరగతులను అందిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 1.20 లక్షల మంది విద్యార్థి, విద్యార్థినులకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా నైపుణ్య తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రంజిత్ సహా బీసీ వెల్ఫేర్ హాస్టల్ అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వసంతాలు పూర్తి చేసుకున్న రోజు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బూర్జువా వర్గ రాజకీయాలను కులాదోసి కార్మిక రాజ్యాన్ని ఏర్పాటుచేసేది సిపిఐ పార్టీకందిక చెన్నకేశవులు సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి భారత కమ్యూనిస్టు పార్టీ 99 వసంతాలు ముగించుకొని వందవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో సిపిఐ జెండాను మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సరైన సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆపట్టి నుండి నేటివరకు కార్మికవర్గ దృక్పథం తో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పున్నావు రాయిలర్ పోరాటం తెబాగా పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర ఈ దేశంలో కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు తాము నమ్ముకున్న సిద్ధాంతం కొరకు ప్రజలను మతం కులం ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతం కల పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు నేడు బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పన్నుల్లో రాయతీలు ఇస్తూ లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాపిచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై ఎన్నాడు లేని ఊహించని విదంగా అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతుందని ప్రజల సమస్యలైన విద్య వైద్యం ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం దేవుళ్ళ పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని ప్రజలకు ఆవాస్తవాలను చెప్పి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేస్తున్న అబద్ధలను తిప్పికొట్టాల్సిన అవసరం ముఖ్యంగా కమ్యూనిస్టు కార్యకర్తల పైనే ఉందని అన్నారు ప్రజలకు ఉచిత విద్య వైద్యం నివాస గృహాలు చదువుకు తగ్గ ఉపాధి కార్మిక భద్రత వయస్సు పై బడిన వారికి జీవించే హక్కు లాంటి వి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని నేడు ప్రజలు కనీస నిత్య జీవిత అవసరాలు తీర్చుకోవడం కోసం అనేక కష్టాలు పడుతున్నారని ఈ దేశంలో 99 శతంగా ఉన్న ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ నాయకులు ఆ దిశగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పర్వతం ఎల్ల స్వామి, ప్రవీణ్ పిట్టల బుచ్చమ్మ, దబ్బేట వీరయ్య, బక్కి నరసయ్య, ముత్యాల శ్రీలత, దూలం రజిత, చాగంటి స్వరూప ,కందిక సతీష్ ,రాజ్ కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు



## ఎర్రోళ్ల శ్రీనివాసరావు పరామర్శించిన మాజీ జెడ్పి కోఆప్షన్ మన్సూర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 26 :

ఎస్సీ, ఎస్టీ కమిషన్ తెలంగాణ రాష్ట్ర మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ని మాజీ మెదక్ జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి పరామర్శించారు. మాసబ్ ట్యాంకులోని పోలీస్ స్టేషన్లో ఎర్రోళ్ల శ్రీనివాస్ ను కలిశారు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తుందని, ప్రజా పేరిట పోలీస్ రాజ్యాన్ని నడిపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని మండిపడ్డారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా చరణ్ దీప్ ఎన్నిక

శంషాబాద్:ప్రజా గొంతుక



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్,ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శంషాబాద్ పట్టణం, మధురానగర్ ప్రాంతానికి చెందిన చరణ్ దీప్, నియమితులయ్యారు. ఈ నియామకం, ఆయన విద్యార్థి సంఘటనల్లో చేసిన కృషి, నాయకత్వం మరియు సామాజిక సేవా పనుల ఆధారంగా జరిగింది.చరణ్ దీప్, తమ నియామకాన్ని స్వీకరించి, ఏబీవీపీ లో మరిన్ని విజయాలను సాధించేందుకు తన కృషిని కొనసాగిస్తానని చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలమాకుల ఎంపీటీసీ కొడవత్ సరిత రవీందర్ నాయక్

ప్రజా గొంతుక /షాద్ నగర్:



రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో గురువారం నాడు జరిగిన వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలమాకుల మాజీ ఎంపీటీసీ కొడవత్ సరిత రవీందర్ నాయక్ అన్న కూతురు ఇందు నాయక్, నరేష్ నాయక్ వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్, పాలమాకుల నీళ్ల శ్రీధర్ గౌడ్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలి - మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ప్రజా గొంతుక /షాద్ నగర్:




మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు, "నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు తమకిష్టమైన క్రీడా విభాగంలో రాణిస్తే సమాజంలో తగిన గుర్తింపు వస్తుంది."బుధవారం షాద్ నగర్ పట్టణంలోని మరియరాని హై స్కూల్ మైదానంలో నిర్వహించిన 15వ జూనియర్ చౌక్ బాల్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా, అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు క్రీడారంగంలో విభిన్న స్థాయిలలో ప్రదర్శనలు ఇవ్వడం గర్వకరమని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులను పొందడం మరింత స్ఫూర్తిదాయకమని చెప్పారు.క్రీడలు సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా, శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి వయస్సు వారికీ తమ కిష్టమైన ఆటలను ఆడుతూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అథ్లెట్ శంకర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఇతర నాయకులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## దాక్షిత కారు కేర్ సెంటర్ ను

వాహన దారులు సద్వినియోగం చేసుకోవాలి దాక్షిత కారు కేర్ సెంటర్ నిర్వహకులు టి,గోపి ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 26) సూర్యాపేట:

దాక్షిత కారు కేర్ సెంటర్ ను కారు వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని దాక్షిత కార్ కేర్ సెంటర్ నిర్వాహకులు టి, గోపి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్ వద్ద గురువారం నూతనంగా దాక్షిత కార్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కారు వాహనదారుల కు అందుబాటులో ఉండే విధంగా కార్ వాషింగ్, డీటెలింగ్, టెఫ్రాన్ కోటింగ్, నాన్ కోటింగ్, నైన్ హెచ్ కోటింగ్, టెన్ హెచ్ కోటింగ్, సెరా ఫాక్, పిపిఎఫ్,వంటి అధునాతన పరికరాలతో కూడిన సౌకర్యాలు తమ వద్ద అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

## జారండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించండి

సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి.డిసెంబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ఝార?ండ్ తరహాలో గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం అనేకమంది త్యాగాలు చేసి బలిదానాలతోటి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులకు నేటి వరకు న్యాయం జరగలేదని ఝార?ండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి నెలవారి పెన్షన్ ఇస్తున్నదని అలాగే ఇండ్లు హెల్త్ కార్డులు మిగతా రాయితీలు కల్పించి గౌరవిస్తున్నదని మరి మన రాష్ట్రంలో నేటి వరకు ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు లేకుండా ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి భాగ్యమ్మ కు ఘన నివాళులు



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

నల్లగొండ-ఖమ్మం-వరంగల్-జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి భాగ్యమ్మ చనిపోవడం జరిగింది వారి భౌతికకాయానికి నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి కృష్ణారెడ్డి.

## యాదగిరి మృతి పార్టీకి తీరని లోటు



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో గడ్డం యాదగిరి అనారోగ్యముతో మృతి చెందడం జరిగింది. వారు చిన్ననాటి నుండి వారి తండ్రి కూడా సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా యాదగిరి పనిచేశారు చేనేత కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలలో పాల్గొని ముందుండి నడిపించారు. యాదగిరి మృతి పార్టీకి తీరని లోటు వారి కుటుంబానికి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఎల్లవేళలా అండదండలతో ఉంటదని కొనియాడారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం 9300 సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ మాట్లాడారు. మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ ఎక్స్ ఎంపీటీసీ సీనియర్ నాయకులు ఎలక రాజు యాదగిరి పార్టీ సహాయ కార్యదర్శి ఘర్ష నరసింహా సీనియర్ నాయకులు గడగొట్టి జంగయ్య చీమ కండ్ల రామచంద్రం చెక్క శ్రీను చీమ కండ్ల ముత్యాలు పగిళ్ల శ్రీనివాసరెడ్డి చెరుకు అశోక్ కుటుంబ సభ్యులు గడ్డం రాము లక్ష్మణ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు

నూతనంగా ఆర్ కే చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభం ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఆర్ కె చిల్డ్రన్స్ హాస్పిటల్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మామిడి వెంకట్, మామూనురి రమేష్ వేల్పుల రవి లు మాట్లాడుతూ గత మూడేళ్లుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు నూతనంగా పిల్లల ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉండనుందని అన్నారు. అనుభవం కలిగిన వైద్యుడిచే చిన్నారులకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు తమ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకొని ఆదరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, తదితరులు ఉన్నారు.

## మాదారంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



మాదారం టౌన్షిప్ లో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు నేటితో పూర్తి అయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూరు మండల కార్యదర్శి సాలిగామ సంతోష్ ఏఐటీయూసీ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ బయ్య మొగిలి ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బానేష్ బానే సిపిఐ మాదారం శాఖ కార్యదర్శి పట్టి శంకర్ తాండూర్ మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ ఉప్పల అంజయ్య పెద్ది రమేష్ జాడి మల్లయ్య నాడిపల్లి ప్రకాష్ రావు గుండేటి నరేష్ జాడి తిరుపతి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## తూళ్ళ వీరేందర్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీశైలం

పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ గొల్లూరి శ్రీశైలం ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 26 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ తన నివాసంలో తూళ్ళ వీరేందర్ గౌడ్ జన్మదిన సందర్భంగా గొల్లూర్ శ్రీశైలం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొమ్మ మహేందర్ బాబు, రాఘవేందర్ గౌడ్, గొల్లూర్ నరేందర్, నత్తి రాఘవేందర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## అమిత్ షాపైచర్యలుతీసుకోండి

కేశంపేట కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన ప్రజా గొంతుక /కేశంపేట:



అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్ను అవమానపరిచే వ్యాఖ్యలు చేసిన కారణంగా గురువారం, కేశంపేట కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో కేశంపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు.అనంతరం, ఏఎస్ఐ నర్సింలుకు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రూప్ల నాయక్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, తుమ్మల గోపాల్ ముదిరాజ, నాయకులు కరుణాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తైద పర్వతాలు, భీమయ్య, సురేష్, రాజేందర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, కృష్ణ, కిష్టయ్య, రాజేందర్, అంజయ్య, సాయిలు, రాజు, మల్లేష్, మధుకర్, చంద్రశేఖర్, రాజేష్, శివ, శ్రీకాంత్, శ్రీశైలం, శంకర్, హరీష్ రెడ్డి, రామచంద్రి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట రక్షణ కంచెలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వవద్దు

ఎన్పీడీసీఎల్ ఏ ఈ చందూలాల్ ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 26



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో గురువారం 11 కేవీ విద్యుత్ వైర్లకు రైతులు మొక్కజొన్న పంట రక్షణకు అక్రమ కనెక్షన్ వేసుకున్న వైర్లను గుర్తించిన ఎన్పీడీసీఎల్ ఏఈ చందులాల్ సిబ్బందితో వైర్లను తొలగించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రైతులు పండించిన మక్కజొన్న పంటలను అడవి పందుల బెడద నుండి కాపాడుకోవడానికి పంట చుట్టూ ఇనుప తీగలతో కంచె ఏర్పాటు చేసి 11 కేవీ విద్యుత్ వైర్ల నుండి విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారని,అడవి పందులు తాకగానే విద్యుత్ ప్రమాదంతో అవి మరణిస్తున్నాయని, వెంటనే విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో విద్యుత్ క్రమబద్ధీకరణకు వచ్చే విద్యుత్ సిబ్బంది కూడా ప్రమాదాల బారిన పడే సంఘటనలు ఉన్నాయన్నారు. ఇలాంటి ఘటనలలో విద్యుత్ ప్రమాదాలు జరిగితే విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం ఉండదని హెచ్చరించారు. రైతులందరూ సహకరించి విద్యుత్ మెయిన్ వైర్ల నుండి అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని, విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ కోరారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర ఎర్రజెండాది /మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తారీఖున ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాల నిర్వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు గత 100 సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు వచ్చిన ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు భాగంగా డిసెంబర్ 30వ తేదీన నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సానుభూతిపరులు మేధావులు పాల్గొని ఈ యొక్క బహిరంగ సభ ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి ,సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు వెంకటేష్, ఎస్ ఏ రెహమాన్ ,టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, బోయ మంకులు, దాసరి కృష్ణ, కుంటి పాపయ్య, నరసింహ, యాదయ్య, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

విప్లవాభివందనాలతో పల్లె శేఖర్ రెడ్డి

# సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు. ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది):





రాష్ట్రస్థాయి క్రీడా పోటీలపై జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది అని తెలిపారు,మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలుని ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నందుకు శుభపరిణామంగా పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 పోటీలలో భాగంగా మెదక్ నుండి యువతి యువకుల కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, ఫుట్బాల్ , టేబుల్ టెన్నిస్ మరియు అత్య – పత్య క్రీడాకారులు గురువారం రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనడానికి పంపించడం జరిగిందని అన్నారు. వీరందరూ మహబూబ్నగర్, హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలలో జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని చెప్పారు.ఇప్పటికే ఆర్చరీ, అథ్లెటిక్స, ఆత్యాపాత్య, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, చెస్, సైక్లింగ్, ఫుట్బాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, కరాటే, ఖో-ఖో, కిక్ బాక్సింగ్, ఉషు, బాక్సింగ్, సేపక్ తక్ర, సాఫ్ట్ బాల్, యోగ మరియు టేబుల్ టెన్నిస్ క్రీడలలో బాలబాలికలకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందన్నారు . అన్ని క్రీడలలో కలిపి మొత్తం 199 మంది బాలికలు 168 మంది బాలురు మొత్తం 367 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని వివరించారు. . ఈరోజు జిల్లా నుండి కబడ్డీ క్రీడాకారులు 12 మంది బాలురు 12 మంది బాలికలు మొత్తం 24 మంది క్రీడాకారులతో కూడిన జిల్లా జట్టు తో పాటు 2 టీం మేనేజర్ మరియు కోచ్లు ఉన్నారని తెలిపారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ,రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వివరించారు.తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో.. ముందుకు పోతున్నామన్నారు.మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో.. పనిచేస్తున్నామన్నారుపల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో.. పగడ్బందీగా ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామన్నారు.రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని,గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం, ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. అని కలెక్టర్ వివరించారు.ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయన్నారు. వివక్షతకు తావు లేకుండా పారా,క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కపోటీలో మరో ప్రత్యేకత అన్నారు.ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ డిసెంబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి.**

తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం. అరూరు గ్రామపంచాయతీ పరిధిలోని వలిగొండ మత్స్యగిరి గుట్ట వద్ద నివాసం ఉంటున్న నివాసముంటున్న ఎండి రషీద్ తండ్రి జానీ మియా గుండెపోటుతో మరణించినందున వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ నాయకులు బండారు నరసింహ రెడ్డి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్యమాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్ సుంకి ఆనంద్ మీసాల మచ్చగిరి పిట్టల శివ రవ్వ నవీన్ యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్ , తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది

# పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న

డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి గారు. స్టేట్ కోఆర్డినేటర్ వనపర్తి నియోజ వర్గ యువ నాయకులు.
ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మండలం గుమ్మం గ్రామానికి చెందిన కురుమూర్తి చంద్రకళ గారు కూతుర్ల మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎల్ల స్వామి గారి మేనకోడళ్ల పొట్టి చీర కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి గారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మరియు డాక్టర్ జిలేల ఆదిత్య రెడ్డి గారు వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడుస్టేట్ కోఆర్డినేటర్ విచ్చేసి వారి కూతుర్లను ఆశీర్వదించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పెబ్బేర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపూర్ సహదేవుడు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి. నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు “పొదెం” పరామర్శ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలంలోని పలు కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య గురువారం పరామర్శించారు. లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కటుకూరి సుబ్బారావు దశదిన కార్యక్రమాలకూ, పెద్దనల్లబల్లి గ్రామానికి చెందిన బోదభట్ల జగదీష్ సంవత్సరీక కార్యక్రమాలలో పాల్గొని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినిల్, టీపీసీసీ మీడియా %౦% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా, మండల వైస్ ఉపాధ్యక్షులు హరికృష్ణ హరికృష్ణ, నటరాజ స్వామి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శిరపు అప్పల రెడ్డి,డింగి సందీప్ రెడ్డి,కోళ్లపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, కొంపెల్లి మహేష్, అనంతుల రమేష్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 194జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



టి పి టి ఎల్ ఎఫ్ జిల్లా కన్వీనర్ జే నరసింహారావు. ప్రైవేటు పాఠశాల కళాశాల ఉపాధ్యాయులందరికీ ఆరోగ్యశ్రీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి
ప్రైవేట్ టీచర్స్ కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి
ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 26) సూర్యాపేట:

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి 2 -2025 న సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయుల గౌరవ సన్మాన సభ పోస్టర్ ను జిల్లా కన్వీనర్ నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక సూర్యాపేట పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలల్లో కరపత్రాలు ప్రచారం విడుదల చేయడం జరిగింది కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కొరకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి, ప్రైవేటు పాఠశాల కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికీ ఆరోగ్యశ్రీ కార్డు ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇచ్చి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో ప్రైవేటు టీచర్లకు రిజర్వేషన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ప్రైవేట్ పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి గౌరవ సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సన్మాన సభ జనవరి రెండవ తేదీ 2025న యుటిఎఫ్ జిల్లా కార్యాలయం సూర్యాపేట యందు మధ్యాహ్నం మూడు గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ..శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్, వీరన్న, రజిత నాగమణి శైలజ రెడ్డి, శైలజ, శోభన్, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.





## పేదింటి వధువుకు పుస్తే మట్టెలు పంపిణీ చేసినమాజీ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం

ప్రజా గొంతుక (పాపన్నపేట)

పాపన్నపేట,మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబం అయిన గడ్డమిది వెంకటేశం కూతురు ఉమారాణి వివాహానికి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో కుమ్మరి పద్మ – జగన్నాథం పుణ్య దంపతులు వధువుకు పుస్తె మట్టెలు అందజేశారు. ఈసందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ప్రజా సేవ చేయడం సంతృప్తిని ఇస్తుంది అని ప్రజలకు సేవ చేయడమే నాకు మనోదైర్యం అని ప్రజా సేవే నా లక్ష్యం అని సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు వినియోగించడం సంతోషంగా ఉందని అన్నారు. పేదరికం నుండి నేను నేర్చుకున్న ప్రతి పాఠం నాలో మానవత్వాన్ని పెంపొందిస్తుంది. మనం ఎంత సంపాదిస్తే ఏముంది మన అనుకున్న వారికి సహాయం చేయలేనపుడు ఆ సంపాదన వ్యర్థం . మన మంచితనమే మనల్ని రక్షిస్తుంది అని అన్నారు. పుస్తే మట్టెలు అందజేసినందుకు గాను కుటుంబ సభ్యులు, బందువులు కృతజ్ఞతలతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోమాజీ డైరెక్టర్ మనోహర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గదాస్, మాజీ వార్డ్ మెంబర్లు సోమశేఖర్, శేఖర్, రాజు, బీఆర్ఎస్ నాయకులు భూమేష్, రైతు వేదిక అధ్యక్షులు.యాదగిరి, ఎల్లప్ప,కృష్ణ,రాములు,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:





సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన చింతల రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్ ,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాదగోని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమ నాయకుడు మాలోత్ సాగర్కు జక్కలొద్ది గుడిసెవాసులు గురువారం ఘన స్వాగతం పలికారు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:









ప్రజా ఉద్యమ నాయకుడు మాలతో సాగర్ కు పూలు చల్లి,హారతులిచ్చి ఆహ్వానించారు.గత సంవత్సర కాలంగా మీకు దూరంగా ఉన్నామంటు ఆయనను హత్తుకొని కన్నీటి పర్యంతరం అయ్యారు.2022 సంవత్సరంలో సీపీఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్ ఆధ్వర్యంలో సుమారు ఐదు వేల మంది ఇళ్ల స్థలం లేని పేదలు జక్కలొద్దిలో భూ పోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకున్నారు. అనేక నిర్బందాలు ఎదుర్కొని గుడిసెల్లోనే నివాసం ఉన్నారు. కాగ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో గత అధికార పార్టీ బీఆర్ఎస్ నేతలు గుడిసెవాసులను ప్రలోభపెట్టారు. దీంతో అక్కడి అంతర్గత కారణాల వలన సాగర్కు, గుడిసెవాసులకు దూరం పెరిగింది. దీంతో సుమారు సంవత్సరం నుంచి సాగర్ గుడిసెవాసులకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే గుడిసెలల్లో సమస్యలు పెరిగాయి. సాగర్తోనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించిన పేదలు గత రెండు నెలలుగా సాగర్ ఇంటి చుట్టు తిరుగుతున్నారు. నువ్వొస్తేనే మా సమస్యలు పరిష్కారం అవుతాయి. మా గుడిసెలు నిలబడుతాయని తమ బాధలను విన్నవించుకున్నారు. దీంతో సాగర్ స్పందించి అక్కడున్న స్థానిక నాయకులను, పేదలను సమన్వయ పరిచారు. వారి ఆహ్వానం మేరకు గురువారం జక్కలొద్ది గుడిసెవాసుల దగ్గరికి వెళ్లారు. ఆయన రాకతో గుడిసెవాసుల్లో ఆనందం వెల్లువిరిసింది. ఆయనను హత్తుకొని ఆనందం వ్యక్తం చేశారు. మా నాయకుడు మా కోరిక మేరకు మా దగ్గరికీ వచ్చారని సంబర పడ్డారు. తమ నాయకత్వంలోనే కొనసాగుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ, భూ మాఫియా, రౌడీ షీటర్ల నిర్బంధాలను ఎదుర్కొని ప్రాణాలకు సైతం తెగించి పోరాటం చేసి భూమిని సాధించామన్నారు. సుమారు మూడు వేల మంది పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న భూములను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పేదలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తాను నిత్యం ప్రజల కోసమే పనిచేస్తానన్నారు. అందరి సహకారంతో గుడిసె కేంద్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. పేదలు కొంత మంది మాటలు నమ్మి తప్పుడు పద్దతుల్లో వెళ్లవద్దని సూచించారు. తాను నిత్యం పేదల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు.

# పాలకుడిలా కాకుండా సేవకుడిలా అభివృద్ధి చేస్తున్నా

పదేళ్లు కనీసం వసతులు కల్పించని నాయకులు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు..అధికారం పోగానే ఇంట్లో పడుకుని సామజిక మధ్యమాల్లో ప్రశ్నించడం వలన జరిగేది ఏమి లేదు.నాయిని... ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సమయానూసారంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, కొబ్బరికాయ శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ గెలిచినా మీడియా మిత్రులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకష్ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ %-% 2024 బహుమతులు ప్రదానోత్సం చేసారు.పదేళ్లలో %దీ=హా%, బీజేపీ పార్టీ నాయకులు చేసింది ఏమి లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కనపడుతుందని, పదేళ్లలో అభివృద్ధి చేయకుండా రాజకీయ పబ్బం గడిపి ఇప్పుడు అభివృద్ధి పట్ల మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి అమలు చేస్తూ, అప్పుల ఊబీలో ఉన్న రాష్ట్రాన్ని మెరుగు పడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలి

సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘీభావం తెలిపిన డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



శిక్షా ఉద్యోగుల సమ్మె 17వ రోజుకు చేరింది. మండల విద్యా వనరుల కేంద్రాలు సీఆర్పీ లు లేక, ఉన్నత పాఠశాలలు పి టి ఐ లు లేక, కేజీబీవీ పాఠశాలలు ఎస్ ఓ లు, సి ఆర్ టి లు లేక సతమతం అవుతుంటే ప్రభుత్వం ఏమీ పట్టనట్టు ఉండడం సరికాదు వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులతో ముఖ్య మంత్రి చర్చలు జరపాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య డిమాండ్ చేశారు.ఈ రోజు సమ్మె దీక్షా శిబిరాన్ని డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో సందర్శించి సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడుతూ 17 రోజులుగా కేజీబీవీ లో చదివే పేదల పిల్లలకు విద్య అందడం లేదు అన్న విషయం ప్రభుత్వం ఆలోచించాలి అన్నారు. వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించి పరిస్థితిని చక్కదిద్దాలి అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపకుండా వారి స్థానంలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలనే ఆలోచన చేయడం సరికాదు అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు జి ఆనంద్ భాస్కర్, జిల్లా కార్యదర్శి తండు ప్రభాకర్, ఎం. డి. సాహెబ్ ఆలీ, ఏ. రామకృష్ణ, ఆర్. సుధాకర్, నాయకపు పరమేష్, ఇరుగు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ పట్టణంలోని తొండుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన హోటల్ ప్రారంభం వేగంగా విస్తరిస్తున్న శంషాబాద్ పట్టణంలో అన్ని హంగులతో నూతన హోటల్ నిర్మాణం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో ప్రారంభోత్సవం చేయించిన హోటల్ నిర్వాహకుడు మేకల వెంకటేష్ ముదిరాజ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





శంషాబాద్: గురువారం, శంషాబాద్ పట్టణంలో నూతన హోటల్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ హోటల్ శంషాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో,ప్రారంభించబడింది.హోటల్ ప్రారంభోత్సవ సందర్భంగా, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, శంషాబాద్ పట్టణం హైదరాబాద్ కు సమీపంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా గుర్తించబడిందని చెప్పారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు, తదుపరి హబ్‌గా శంషాబాద్ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ హోటల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ,విమానాశ్రయానికి సమీపంలో, విమానాశ్రయము, ఔటర్ రింగ్ రోడ్డు వంటి ప్రాధాన్య ప్రాంతాలకు సమీపంగా నిర్మించబడింది. ఈ ప్రాంతంలో వాణిజ్య మరియు నివాస అవసరాలకు చాలా డిమాండ్ ఉన్నందున, ఈ హోటల్ మంచి ప్రతిస్పందనను అందుకుంటుంది.ఈ హోటల్, కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా, లగ్జరీ సౌకర్యాలతో నిర్మించబడినది. మేకల వెంకటేష్ ముదిరాజ్ గారు రాజకీయంగానే కాకుండా మంచి వ్యాపారవేత్తగా కూడా స్థిరపడాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, పట్టణానికి చెందిన పలువురు రాజకీయ నేతలు, వ్యాపారస్తులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొని మేకల వెంకటేష్ ముదిరాజ్ గారికి అభినందనలు తెలిపారు.

# వలస ఆదివాసీల అభివృద్ధికి పోలీస్ శాఖ ప్రత్యేక కృషి

దుమ్ముగూడెం సీఐ బొడ్డు. అశోక్ ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




వలస ఆదివాసి గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఇతర శాఖల సమన్వయంతో పోలీసు శాఖ ప్రత్యేక కృషి చేస్తుందని దుమ్ముగూడెం సీఐ బొడ్డు అశోక్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామమైన సిరిగుండం గ్రామంలో ప్రజలకు నిత్యవసర సరుకులు సోలార్ లైట్లు గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం ఇన్ స్పెక్టర్ బొడ్డు అశోక్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపడతామని తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలోని యువత, పిల్లలు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి మెరుగైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్ఐ లు వెంకటప్పయ్య, గణేష్ మరియు స్పెషల్ పార్టీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్యాంకుబండ్ అంబేద్కర్ విగ్రహం నుండి నాంపల్లి బిజెపి కార్యాలయానికి భారీ ర్యాలీలో

పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:(నాంపల్లి) హైదరాబాద్ :డిసెంబర్ :26





భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి మరియు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఎస్టి మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ తదితరులు పాల్గొన్నారు



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

సంక్రాంతి క్రికెట్ పోటీలు ప్రారంభించిన సిఐ బి.అశోక్
ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

క్రీడలు ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ఏజెన్సీలోని యువత క్రీడల్లో రాణించాలి అని దుమ్ముగూడెం సీఐ బి అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ములకపాడు క్రీడా మైదానంలో దుమ్ముగూడెం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత చదువుతో పాటుగా క్రీడలలో కూడా రాణించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల వారి ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న మేనేజ్మెంట్ వారిని సిఐ అభినందిస్తూ వారికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం సిఐ కొద్దిసేపు మైదానంలో బ్యాటింగ్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గణేష్, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, దుమ్ముగూడెం సీనియర్ క్రీడాకారులు రఘు హరికృష్ణ కామేష్ రాము మేనేజ్మెంట్ సభ్యులు హేమంత్,చంద్ర శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి - మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి

లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం!‌ దేశానికి అంబేద్కర్ మాత్రమే దిక్సూచి!...రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే! ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:





అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి కేంద్ర హోం శాఖ మంత్రిగా కొనసాగుతూ పార్లమెంటు సాక్షిగా అదే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పే%శీ%తవరకు వదిలిపెట్టమని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే హెచ్చరించారు. గీసుకొండ మండలంలోని మనుగొండ గ్రామంలో దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్), మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమార్ గాడ్గే మాట్లాడుతూ... వెంటనే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని లేని పక్షంలో దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నూటికి 90 శాతంకు పైగా ఉన్న బహుజన సమాజానికి ముమ్మాటికి మార్గదర్శి అంబేద్కర్ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్, మాల మహానాడు నాయకులు కొమ్ము మల్లస్వామి, తుప్పరి నర్సయ్య, డిబీఎఫ్ నాయకులు మాదాసి కట్టమల్లు, జన్ను సాంబయ్య, కొమ్ము ఆనందం, మంద ఐలయ్య, బొట్ల ఆనందం, గుండాల మోహన్ తదితరులు పాల్గోన్నారు.

## తూళ్ళ వీరేందర్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాసుల సురేష్

సిగిరిపురం గ్రామం మాజీ సర్పంచ్ కాసుల సురేష్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 26 చిక్కిరి శ్రీకాంత్





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో ఉన్నటువంటి తూళ్ళ వీరేందర్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ సర్పంచులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



## స్మశాన వాటికకు దారి లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

అధికారులు స్పందించకపోతే ఉద్యమం చేపడతం
ప్రజా గొంతుక డిసెంబర్ 26 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

చంద్రుగొండ మండలంలో గల అంబేద్కర్ కాలానికి చెందిన దళిత సోదరులు ఎవరైన మరణిస్తే దహన సంస్కరణకు స్మశాన వాటికకు తీసుకువెళ్లడానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారని సామాజిక మాధ్యమాల్లో తెలుసుకొని గురువారం నాడు ఆదివాసీ నాయకులు తంబర్ల రవి.చంద్రుగొండలో ఉన్న బీజేపీ,టీడీపీ పార్టీ నాయకులతో కలిసి దళిత సోదరులను కలుపుకొని స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించడం జరిగింది.ప్రభుత్వాలు మారుతున్న పేదల బతుకులు మారడం లేదని ఎంతోమంది అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రం ఇచ్చిన కూడా స్పందన లేకపోయిందని,ధీనిపై మంత్రులు,స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోతే కలిసొచ్చే పార్టీలను కలిపి పార్టిలకతీతంగా జనవరిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్,కోడెం నాగేశ్వర్రావు,టీడీపీ మండల మహిళా నాయకురాలు డా.విజయలక్ష్మి,టీడీపీ మండల అధ్యక్షులు సత్యనారాయణ,వెంకటేశ్వరరావు బుజ్జి.దళిత సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ని సన్మానించిన... పలకపాటి రాజేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ నూతనంగా వచ్చిన ఎస్ఐని సన్మానించిన, తెలంగాణా ఉద్యమనయకుడు గోపతి ఎర్ర మల్లయ్య గీతాంజలి డిగ్రీకళాశాల కరస్పాండెంట్ పలకపాటి రాజేష్ కుమార్,పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి సీతక్క

ప్రజా గొంతుక డిసెంబర్ 26 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం సీతాయిగూడెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న తెలంగాణరాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దణసరి సీతక్క.ఈ సందర్భంగా ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యువజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన పేటేటి నరసింహారావు,పాలకుర్తి రత్నభూషణం అశ్వారావుపేట నియోజకవర్గయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుంపుల రవితేజ,కుంజా సురేష్,ఎస్సిసెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి,కొండ్రు రవి,చిడిపి బాను,మరీదు నాగు,కొప్పుల రాంబాబు,మడకం శ్రీనివాస్ మరియు కోటోజు విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## వెం నరేందర్ రెడ్డికి జగదీశ్వర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 26 (ప్రజాగొంతుక) :



ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ రెడ్డి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వేం.నరేందర్ రెడ్డి నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.



## ఆర్యవైశ్య క్యాలెండర్ ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 26 (ప్రజాగొంతుక) :

ఆర్య వైశ్య సంఘం మాదాపూర్ నూతన ఆంగ్ల సంవత్సరం -2025 క్యాలెండర్ ను గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆర్య వైశ్య సంఘం మాదాపూర్ అధ్యక్షులు శ్రీ కె బాలరాజు, మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ కొండూరు మురళి , కోశాధికారి దొడ్ల సుధాకర్ , మరియు వ్యవస్థాపకులు మరియు ట్రస్ట్ సభ్యులు కొత్త అశోక్ కుమార్, గోలి రాజు, బాదం భాస్కర్, బాదం శర్వా లింగం ,సిద్దిలింగం, రాజేందర్, శివ రామ కృష్ణ, వై స్ మూర్తి, దర్శి శ్రీనివాస్, సాయి బాబా చిన్న పరమేశ్ ,నరేష్, తల్లెం నాగరాజు, మారం నరేష్, అరవింద్ కుమార్ ,రామారావు మధు సూదన్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్సై డి. రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు,ఎస్సై దీకొండ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.